ఇసుక అక్రమ తవ్వకాలపై హైకోర్టులో పిటిషన్

మాట్లాడుతున్న ఎర్రంశెట్టి రామరాజు

రప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలో గోదావరి పరివాహక ప్రాంతంలో కొనసాగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై రాష్ట్ర హైకోర్టులో ఈ నెల 9న పిటిషన్ దాఖలు చేశామని ఎర్రంశెట్టి రామరాజు తెలియజేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించి కె.గంగవరం మండలం, పాతకోట, బట్లపాలిక, మసకపల్లి, గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలు నిలుపుదల చేయమని కోరుతూ ఏపి హైకోర్టులో రిటి పిటేషన్ వేసినట్లు ఇండిపెండెంట్ ఎంఎల్ఎ అభ్యర్థి యర్రంశెట్టి రామరాజు తెలియజేశారు.

అభివృద్ధికే ప్రాధాన్యత

- మంత్రి పినిపే విశ్వరూప్
- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

సిసి రోడ్డు ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్, పాల్గొన్న ఎంఎల్‌సి ఇజ్రాయిల్ తదితరులు

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. శనివారం స్థానిక పురపాలక సంఘ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పురపాలక పరిధిలో సాధారణ, 15 ఆర్థిక సంఘం గడప..గడపకూ మన ప్రభుత్వం నిధులైన రూ.237.16 లక్షలతో పలు వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. వీటిలో స్థానిక 2 మరియు 4 వ వార్డుల్లో కెఎన్‌ఎఫ్ రోడ్డు వయా కాపు కల్యాణ మండపం నుంచి శేషాశ యన గుడి వరకు రూ 25 లక్షల వ్యయంతో నిర్మించిన సి.సి రోడ్డును తొలుతగా మంత్రి ప్రారంభించారు. స్థానిక 5, 6 వ వార్డులలోని సూర్యనారాయణ పేటలో రూ.45 లక్షలతో నిర్మించిన సి.సి రోడ్డు ను మంత్రి ప్రారంభించారు. పట్టణ 27 వ వార్డు ఇడబ్ల్యూఎస్ కాలనీ నందు రూ 70 లక్షల వ్యయం తో నిర్మించి 'విశ్వరూప్ కమ్యూనిటీ హాల్'గా నామకరణం చేసిన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి కమ్యూనిటీ హాలును మంత్రి ప్రారంభించారు. తదుపరి పట్టణ 23 వ వార్డు లాల్ బహదూర్ శాస్త్రి స్కూల్ నుంచి వినాయక గుడి వరకు రూ 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభిం చారు. స్థానిక 10 వ వార్డు తిరుగుళ్ల వారి వీధిలో రూ.20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభించి శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. పట్టణ 28 వ వార్డులో రూ.14.57 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు మరియు డ్రెయిన్‌ను మంత్రి ప్రారంభించారు. ప్రారంభించిన స్థానిక పట్టణ 29 వ వార్డు లో మున్సిపల్ చిల్డ్రన్ పార్క్ వద్ద రూ.5.97 లక్షల వ్యయం తో నిర్మించిన సిసి రోడ్డు ను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, పురపాలక సంఘ చైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, వైస్ చైర్మన్ సంసాని నాని, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, వివిధవార్డుల, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఆధారిత యూనిట్ల ఏర్పాటే లక్ష్యం

సోలార్ ప్రకృతి ఆధారిత యూనిట్ ప్రారంభిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-మండపేట

రాష్ట్రంలో 100 ప్రకృతి వ్యవసాయ ఆధారిత యూనిట్లను ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ అన్నారు. మండలంలోని అర్తమూరులో ప్రకృతి వ్యవసాయ రైతు చింతా బాబుల్ రెడ్డి ప్రభుత్వం, సెల్కో ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఆరోగ్య న్యాచురల్ ప్రొడక్ట్స్ మినీ రైస్ మిల్లును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యూనిట్‌కు 35 శాతం సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు జిల్లాలోని అంబాజీపేట, అర్తమూరులలో 2 యూనిట్లు మాత్రమే ప్రారంభమయ్యాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌వైఎస్ఎస్ టెక్నికల్ హెడ్ రాము, జిల్లా డిఆర్‌డిఎ ఎపిడి జిలాని, జిల్లా పిఎఫ్ పిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బివి.రమణ, కాకినాడ డిపిఎమ్ ఎలిఏజర్, హెచ్‌డిఎఫ్‌సి రిటైల్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ పైడిమర్రి నరేష్, ప్రకృతి వ్యవసాయ రైతులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

72 పశువులకు ఉచిత వైద్య పరీక్షలు

పశువైద్య శిబిరాన్ని ఎంపిపి భవాని , సర్పంచ్ సతీష్ కుమారి

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని వెంకటాయపాలెంలో శనిలవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ఎల్లమిల్లి సతీష్ కుమారి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు అంబటి భవాని పాల్గొన్నారు. వైద్య శిబిరంలో 72 పశువులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు మెర్నీడి వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ ఏడి ఒ.రామకష్ణ, మండల పశువైద్యులు ఎం. కృష్ణార్జున, పశు వైద్యులు రామచంద్రరావు, బిందు, జీవనజ్యోతి, సురేష్ బాబులు వైద్య సేవలు అందించారు ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతంచేయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమలకుమారి

ప్రజాశక్తి-అమలాపురం

ఇన్‌స్పైర్ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయవలసిన బాధ్యత విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమలకుమారి సూచించారు. శనివారం స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల సూర్యనగర్ నందు ఈనెల 14న నిర్వహించను న్న ఇన్‌స్పైర్ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముందస్తు ఏర్పాట్లపై జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మ ణ్యం ఆధ్వర్యంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ముందస్తు ఏర్పాట్లు చేసి విద్యా వైజ్ఞానిక సదస్సు చక్కటి ప్రణాళిక సమన్వయంతో విజయవంతం చేయాలని సూచిం చారు. ఈనెల 14న స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సూర్య నగర్ నందు జరిగే జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు అన్ని ముందస్తు ఏర్పా ట్లు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి విధులకు కేటాయించిన సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనేందుకు వచ్చే విద్యార్థులకు ఏ విధమైన అసౌ కర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా వైజ్ఞానిక ప్రదర్శనకు మండలంలోని మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులు తప్పనిసరిగా తిలకించే విధంగా ఏర్పాట్లు చేయాలని మండల విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశించారు .ముఖ్యంగా ప్రాజెక్టులకు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసే విధానం రెండు అంచెలంచెలుగా జరుగుతుం దన్నారు. విద్యా వైజ్ఞానికంగా అను భవం ఉన్న నిష్ణాతులైనటువంటి వ్యక్తులను న్యాయ నిర్ణేతలుగా ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా ఎన్ఐఎఫ్ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్టులు చేయడం జరుగుతుందని జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజరాజేశ్వరి, జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ బి.హనుమంతరావు, మండల విద్యాశాఖ అధికారి దుర్గా దేవి, నిమ్మకాయల గణేశ్వరరావు, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వ పతనానికి 'శంఖారావం' నాంది

ప్రజాశక్తి-కొత్తపేట

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన శంఖారావం వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది అని కొత్తపేట శివారు ఏనుగులమహల్లో జరిగిన సమావేశంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. యువగళం పాదయాత్ర లేని నియోజకవర్గాల్లో ప్రజలను లోకేష్ కలుసుకుంటారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న ఈ శంఖారావం యాత్ర 40 నుండి 50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారని తెలిపారు రోజుకు మూడు నియోజకవర్గాల్లో జరిగే శంఖారావం కార్యక్రమాల్లో లోకేష్ పాల్గొంటారని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయా ప్రాంతాల్లోని సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నమోదు చేసుకుని అధికారంలోకి వచ్చిన తక్షణం వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యురాలు ధరణాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం ఈనెల 11 నుంచి రాష్ట్రంలోని 120 నియోజకవర్గాల్లో నారా లోకేష్ శంఖారావం సభలు నిర్వహించనున్నట్లు టిడిపి అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి తెలిపారు. వీటిని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయం నుంచి శనివారం ప్రకటన విడుదల చేశారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

73 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగర పిహెచ్‌సిలో శనివారం వైద్యాధికారులు డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్నకుమారి, డా. జివి.గీతాంజలి ఆధ్వర్యంలో మండపేట గైనకాలజిస్ట్ డా.కన్యాకుమారి 73 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. వారిలో హైరిస్క్ గర్భిణులను 15 మందిని గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు, లేబరేటరీ పరీక్షలు జరిపి వారికి మందులను అందజేశారు. డా.కె.కన్యా కుమారి మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం గర్భిణులు ఆరోగ్యం పట్ల పాటించవలసిన నియమాలు, జాగ్రత్తలు, తీసుకోవలసిన పౌష్టికాహారం, ఆసుపత్రిలో ప్రసవాల ప్రాముఖ్యత, ప్రభుత్వం ద్వారా కలిగే ప్రయోజనాలను హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, ఎంపిహెచ్ఇఒ జె.మల్లికా ర్జునుడు వివరించారు. వైద్య పరీక్షలకు హాజరైన గర్భిణులకు అంగరకు చెందిన బలుసు రుద్ర మూర్తి ఏర్పాటు చేసిన పలు రకాల పండ్లు, బ్రెడ్స్, బిస్కెట్ అందజేశారు. కార్యక్రమంలో ఎడ్యుకేటెడ్ బి.రామారావు, ఎఎన్ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

మహిళల కోసం సంక్షేమ పథకాలు

బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎంపీ బోస్

ప్రజాశక్తి-రామచంద్రపురం

మహిళా శక్తి దేశానికి ఆక్సిజన్ వంటిదని మహిళలు అభివృద్ధి ఎంతో అవసరమని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పథకాలన్నీ మహిళలపై వర్తించేలా అమలు చేసిందని వైసిపి సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. శనివారం ద్రాక్షారామ మార్కెట్ యార్డ్ లో మండల అధ్యక్షులు అంబటి భవాని అధ్యక్షతన 'వైఎస్ఆర్ ఆసరా' బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, నియోజకవర్గ ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్, పార్టీ పరిశీలకులు ఓమ్మిరఘురాం పాల్గొన్నారు. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలుఅర్హతను బట్టి అందరికీ వచ్చేలా సిఎం జగన్ అమలు చేశారని కొనియాడారు. అనంతరం నియోజకవర్గంలో ఆసరా పథకం కింద మంజూరైన రూ.50.40కోట్ల చెక్కును మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు మెర్నిడి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ , పార్టీ నాయకులు పెట్టా శ్రీనివాస్, పంపన సుబ్బారావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వెంకటాయపాలెం సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి, యనమదల సర్పంచ్ పివి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌సి తోట

ప్రజాశక్తి- మండపేట

భావితరాల భవిష్యత్ ను నిర్ణయంచేది ఓటు అని అటువంటి అమూల్యమైన ఓటు హక్కును మన కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు వినియోగించుకోవాలని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని అర్తమూరులో గ్రామంలో వైఎస్ఆర్ ఆసరా నాలుగవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంపిపి ఉండమట్ల వాసు, మున్సిపల్ కో ఆప్షన్ రెడ్డి రాజాబాబు, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం అర్తమూరు, ఇప్పనపాడు, తాపేశ్వరం, వెలగతోడు, మెర్నిపాడు, పాలతోడు గ్రామాల 566 డ్వాక్రా సంఘాల మహిళలకు రూ. 13 కోట్ల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గొలుగూరి సందీప్ రెడ్డి, చిర్ల జయరారెడ్డి, దాసరి లాజర్, కొప్పిరెడ్డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పలువురు ఆర్థిక సాయం

నగరం లో బాలుని మేనమావకు సాయం అందిసున్న సేవాసమితి

ప్రజాశక్తి-యంత్రాంగం

బాధితులకు శనివారం పలువురు ఆర్థిక సాయం అందజేశారు. వివరాలు ఇవి..

మామిడికుదురు

బాధిత కుటుం బానికి శనివారం గల్ఫ్ యువ నేస్తం, పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం అందజేశారు. వివరాలు ఇఇ.. కోడూరుపాడుకు చెందిన చిన్నారి వాసంశెట్టి పూర్ణచంద్ర తీవ్ర అనారోగ్యం గురయ్యాడు. బాలుడు కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేక ఇబ్బందులు పడుతోంది. బాలుని తల్లిదండ్రులకు 1996-1997 సంవత్సరం టెన్త్ విద్యార్థిని, విద్యార్థులు కొంతమంది కలిసి రూ.10వేలు, మరియు గల్ఫ్ యువనేస్తం సేవాసమితి కార్యవర్గ సభ్యులు రూ.11వేలు మొత్తం కలిసి రూ.21వేలు చిన్నారి పూర్ణచంద్ర వైద్యఖర్సులకువారి మేనమామకు నగరంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గల్ఫ యువనేస్తం సేవా సమితి సభ్యులు, (1996-1997) టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు దొంగ రామ మోహన్, గుబ్బల గోవర్ధన పద్మ తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** బాధిత కుటుంబానికి కాశీ అన్నపూర్ణ దేవి సేవా సంస్థ అధ్యక్షులు గొలుగూరి సతీష్ రెడ్డి శనివారం ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని ర్యాలి గ్రామానికి చెంది బిక్కిన సాయి నాగదుర్గ శివగణేష్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల కాలంలో ఇంటి వద్ద మెట్ల మీద పడిపోవడంతో వెన్నెముక కి దెబ్బ తగిలి ఎడమ కాలు, చెయ్యి పని చేయకపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. తండ్రి అద్దె ఇంట్లో నివసిస్తు తమ ఇంటి స్థలం అమ్మేసి వైద్యం చేయించినా ఇంకా కోలుకోలేదు. రావులపాలెంకు చెందిన కాశీ అన్నపూర్ణ దేవి సేవా సంస్థ అధ్యక్షులు గొలుగూరి సతీష్ రెడ్డి రూ.15వేలు శనివారం గణేష్‌కు అందజేశారు. ఆయన వెంట. సెక్రటరీ మల్లిడిమాధవి, సభ్యులు పడాల సోమిరెడ్డి, మేడపాటి బుల్లి వెంకట్ రెడ్డి, గొలుగూరి నాగ వెంకట సత్య నారా యణ రెడ్డి, కొవ్వూరి సుధాకర్ రెడ్డి, ఆధార్ సెంటర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలో విద్యుత్‌లైన్ల మరమ్మతుల నిమిత్తం శిలంవారిసావరం, రాజగోపాల్ సెంటర్, వైఎస్ఆర్ కాలనీ, రైలు గట్టు, శాంతినగర్, గణేష్ నగర్, వెల్లరోడ్డు, ఆర్గోస్ ఫ్యాక్టరీ, బీర్ ఫ్యాక్టరీ, పెట్రోల్ బంకు సినిమా మ్యాక్స్, రాజగోపాల్ థియేటర్, తోటవారివీధి, అఫీషియల్ కాలనీ, వెల్ల వాటర్ వర్క్స్ కు ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.విజయనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు అందరూ ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

విద్యార్థులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి ఆధ్వర్యంలో 'విద్యార్థి మేలుకో'

ప్రజాశక్తి-అంబాజీపేట

రాష్ట్ర టిడిపి ఆదేశానుసారం అంబాజీపేట ఎస్ఎస్ఎం ప్రయివేటు డిగ్రీ కళాశాల్లో 'విద్యార్థి మేలుకో.. భవిష్యత్తు కాపాడుకో' అనే కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు టిడిపి తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిరుద్యోగం విద్యార్థులపై మోసాలను పొందుపరచిన కరపత్రం ఆవిష్కరించారు. సునీల్‌రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో విద్యార్థులకు నిరుద్యోగులకు ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను కరపత్రాల రూపంలో వారి దష్టికి వెళ్లి వారిని చైతన్య పరుద్దామ అన్నారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కట్టా ప్రభాకర్ మాట్లాడుతూ డిఎస్‌సి ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి ఎన్నికల నేపథ్యంలో దగా డిఎస్‌సిగా మరో మారు మోసం చెయాలనే అసమర్థ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిద్దామని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ అధికార ప్రతినిధి యల్లమెల్లి నాగేంద్ర, అంబాజీపేట మండల నాయకులు మందా రాజేష్, గారు,నేదునూరి రాజకుమార్, కళాశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

సిపిఎం విరాళాల సేకరణ

పాల్గొన్న సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురంలో ప్రజానిధి కార్యక్రమంలో శనివారం సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సామాన్యులు, పేదల కోసం అనునిత్యం ఉద్యమించే సిపిఎంకు అండగా, వెన్నుదన్నుగా నిలిచి భుజం తట్టి ప్రోత్సహించవలసినది ప్రజలేనని ప్రజలపై విశ్వాసంతోనే సిపిఎం నిలబడి పోరాడుతోందని ఆ పార్టీ నాయకులు ఆంద్ర మాల్యాద్రి అన్నారు. 2024 ఫిబ్రవరి 7 నుంచి జిల్లా వ్యాపితంగా ప్రజల వద్దకు వెళ్ళి సిపిఎం ప్రజా ఉద్యమాల నిర్వహణ నిధి వసూలు చేయాలని పార్టీ జిల్లా కమిటీ నిర్ణయించిందని ఆర్థికంగా మీ శక్తిమేరకు తోడ్పడాలని మల్యాద్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎం ప్రజల పార్టీ అని ఈ పార్టీని నడిపించాల్సినది ఆదరించాల్సినది సామాన్య ప్రజలే అని అన్నారు. అందుకే సిపిఎం విరాళాల కోసం మీ ముందుకు వస్తోందని అన్నారు.మన కష్టాల్లో పాలు పంచుకునే పార్టీకి మన కష్టార్జితంలో ఒక చిన్న మొత్తాన్ని విరాళంగా ఇస్తే అదే కొండంత శక్తిగా మారుతుందని, సామాజిక మార్పుకి బాటలు వేస్తుందని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శులు దుర్గాప్రసాద్, కృష్ణవేణి మాట్లాడుతూ నిత్యం సామాన్య ప్రజల బాగు కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం నిజాయితీగా, నిస్వార్థంగా పాటుపడుతున్న సిపిఎం విరాళాలు అందించి సహకరించాలని ప్రజలను కోరారు. ఐద్వా నాయకురాలు నాగ వరలక్ష్మి మాట్లాడుతూ నిత్యం పెరుగుతున్న ధరలతో, తరుగుతున్న ఆదాయాలతో, నిరుద్యోగంతో సామాన్యులు సతమత మౌతున్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రామకృష్ణ పుట్టినరోజు

శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - అంబాజీపేట

టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు మట్టపర్తి రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం పార్టీ శ్రేణులు కేకు కట్ చేసి మట్టపర్తిని సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వక్కలంక బుల్లియ్య, రాష్ట్ర ఎస్‌సి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి చిన్నం విజయారావు, రాష్ట్ర ఎంబిసి సభ్యులు యడ్లపల్లి తుక్కియ్య, నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, గల్లా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వంతెనకు నిధుల మంజూరు

ప్రజాశక్తి-మామిడికుదురు

వంతెన నిర్మాణానికి అధి కారులు నిధులు మంజూరుచేశారు. పాశర్లపూడి లంక నుంచి లూటుకుర్రు రోడ్డు ఇటీవల సుమారు రూ.కోటి పది లక్షలు వ్యయం తో సిమెంట్ రోడ్డుగా ఆధునికీకరించబడింది. మధ్యలో వాడ్రేవుపల్లి మీడియం డ్రెయిన్ ఆధునికీకరణకు నోచుకోలేదు దీంతో వంతెన కుంగిపోయింది. దీనిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మురుగు నీరు పారుదల కు అవరోధం ఏర్పడుతోందని రైతు ల అభ్యర్థన తో కలెక్టర్ స్పందించారు. వంతెన నిర్మాణానికి జెడ్‌పి నిధుల నుంచి రూ.35 లక్షలు, ఎంపీ నిధుల నుంచి రూ.25 లక్షలు, కలెక్టర్ హిమాన్షు శుక్లా రూ.41.60లక్షల నిధులు మంజూరు చేశారని పంచాయతీ రాజ్ డిఇఇ రాంబాబు శనివారం తెలిపారు. టెండర్లు పిలిచి వంతెన నిర్మిస్తామని అన్నారు.

పీవీకి భారతరత్న ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

స్వర్గీయ మాజీ పీవీ.నరసింహారావు కు మరణానంతరం భారత రత్న ప్రకటించడం పట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జగ్గప్ప రాజు స్వగృహం నందు శనివారం పి.ఉదయ భాస్కర వర్మ అధ్యక్షతన జరిగిన సమావేశం పీవీ కి భారత రత్న పురస్కారం ప్రకటించడం తెలుగు వారికి దక్కిన గౌరవంగాపేర్కొంది. కార్యక్రమంలో నియోజక వర్గ కో ఆర్డినేటర్ గెడ్డం సురేష్ బాబు, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు వడ్డీ నాగేశ్వరరావు, గొడి భాస్కర రావు కాశి అచ్యుత రామయ్య సాధనాల రాజాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ యూనియన్‌లో చేరికలు

ప్రజాశక్తి-మండపేట

రామచంద్రపురం డివిజన్ ఎపి స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 యూనియన్ లో శనివారం పలువురు చేరారు. రామచంద్రపురం డివిజన్ 327 యూనియన్ లో వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ రామచంద్రపురం డివిజన్ సెక్రటరీ వై.రవి కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ రాయవరం, వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకులు జిఎన్‌వి.ప్రసాద్ ఎఫ్ఎం పిఠాపురం 327 యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులై యూనియన్ లో చేరినట్లు నాయకులు మీడియా కు తెలిపారు. కార్యక్రమంలో 327 యూనియన్ ఇపిడిసిఎల్ కంపెనీ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు పిఎస్ఎస్ వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు ఎంసిహెచ్ఎస్ఎస్.కుమార్ బాబు, డివిజన్ కార్యదర్శి వియు. రాజ్‌కుమార్, డివిజన్ అడిషనల్ కార్యదర్శి జి.చిట్టిబాబు, జిల్లా నాయకులు వి.రవి, వి.అప్పారావు, ఎస్. విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఇప్పట్లో ఇల్లు కట్టి ఇవ్వడం కష్టమయ్యా.. పంటలు సాగు చేస్కోని.. వచ్చే డబ్బులతో ఇళ్లు నిర్మించుకోమంటున్నారు సారు..!!

నేరాలు ఘోరాలు

వివాహిత అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని చాగల్లు గ్రామ పంచాయతీ శివారు జగనన్న కాలనీ పరిధిలో శనివారం ఒక వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మృతిరాలి తండ్రి కొనకల గోవింద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం..చాగల్లు గ్రామానికి చెందిన జాన దుర్గ (25)కు మీనానగరంలోని మేనమామ శివరామకృష్ణతో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక పాప, బాబు జన్మించారు. అయితే ఇటీవల కాలంలో భార్య, భర్త మధ్య విబేధాలు చోటుచేసుకున్నాయి. దీంతో గత ఆరు నెలలుగా భర్తను వీడి ఆమె తల్లీదండ్రుల వద్ద ఉంటుంది. ఈ నేపథ్యంలోనే గత 3 రోజులుగా ఆమె కన్పించక పోవడంతో చుట్టుపక్కల గ్రామాల్లో బంధువులను కుటుంబ సభ్యులు ఆరా తీశారు. ఈ తరుణంలోనే శనివారం ఆమె ఉంటున్న జగనన్న కాలనీ సమీపంలోని జీడిమామిడి తోటలో ఒక చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. ఈ మేరకు మృతిరాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కోడి పందేలపై పోలీసుల దాడి
16 మంది అరెస్టు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని చిక్కాల గ్రామ శివారులో పామాయిల్ తోటలో శుక్రవారం రాత్రి కొంతమంది వ్యక్తులు కోడిపందాలు ఆడుతుండగా పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 16 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు కోళ్లు, రెండు కత్తులు, రూ.7,150 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఖఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

6,100 కేజీల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం జాతీయ రహదారిపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన దాడుల్లో 6100 కేజీల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం జిల్లా కల్లూరు నుంచి గొల్లప్రోలు మండలం బి.ప్రత్తిపాడు గ్రామానికి పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులకు సమాచారం వచ్చింది. దీంతో రాజానగరం జాతీయ రహదారిలో తనిఖీలు చేపట్టారు. అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని. నిలుపుదల చేసి తనిఖీలు చేపట్టగా 122 ప్లాస్టిక్ బస్తాల్లో సుమారు 6100 కేజీలు బియ్యాన్ని గుర్తించారు. బియ్యం విలువ రూ.2,77,550 ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ బియ్యాన్ని కల్లూరు చుట్టుపక్కల గ్రామాల్లో తెల్ల రేషన్ కార్డుదారుల నుంచి కెజి రూ.23లకు కొనుగోలు చేసి బి-ప్రత్తిపాడు సమీపంలో ఉన్న గ్రామాలకు ఇటుక బట్టి కార్మికులు, చేపల చెరువులకు రూ.26లకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు తెలిపారు. బియ్యంతోపాటు, బియ్యాన్ని రవాణా చేస్తున్న వాహనాన్ని సీజ్ చేసినట్లు వెల్లడించారు. 6-ఎ కేసు, డ్రైవర్ సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎస్పి కెఎస్ఎస్‌వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పరిధిలోని తూర్పు గోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణాపై నిఘా పెట్టినట్లు తెలిపారు ఎవరైనా పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్ నాగవెంకటరాజు, జిల్లా పౌర సరఫరాల అధికారి విజయ్ భాస్కర్, రాజానగరం సిఎస్‌డిటి ఎం.కమల్‌సుందర్, కానిస్టేబుల్స్ లోవరాజు, కిషోర్ రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.

గడ్డి మందు తాగిన వ్యాపారి మృతి

ప్రజాశక్తి -సామర్లకోట

అప్పుల బాధ తాళలేక గడ్డి మంతు తాగిన సామర్లకోట సంపెంగ తోట ప్రాంతానికి చెందిన కిరాణా వ్యాపారి చోణట్ల మణికంఠ (30) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. స్థానిక పోలీసుల వివరాల ప్రకారం కిరాణా వ్యాపారం చేసుకుంటున్న మణికంఠ వ్యాపార పరంగా అప్పుల బాధకు లోనయ్యాడు. దానితో మనస్తాపానికి గురై శుక్రవారం రాత్రి గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. అది గమనించిన కుటుంబికులు అతడిని చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతునికి ఇంకా వివాహం కాలేదు. పోలీసులు కేసు తర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంతగా నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - సామర్లకోట

నవోదయ విద్యాలయలో 9వ తరగతి, ఇంటర్‌లో చేరేందుకు విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఎంఇఒ వై.శివరామ కృష్ణయ్య పర్యవేక్షణలో గవర్నమెంట్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు 192 మందికి గాను, 117 మంది హాజరయ్యారని ఎంఇఒ చెప్పారు.

విజ్ఞాన దాయకంగా అటల్ ఫ్యాకల్టీ

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం నిర్వహించిన 6 రోజుల ఫ్యాకల్టీ నైపుణ్య అభివద్ధి కార్యక్రమం విజ్ఞాన దాయకంగా విజయవంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎఐసిటిఇ టీచింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ స్పాన్సర్ చేసిన స్పీచ్ అండ్ ఇమేజ్ ప్రాసెసింగ్ ఫర్ డిసీజ్ ప్రిడిక్షన్' అనే అంశంపై నిర్వహిరంచిన జాతీయ కార్యక్రమంలో ప్రముఖ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నట్టు చెప్పారు. ఈ వేడుకలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, డీన్ డాక్టర్ జి.సురేష్, డీన్ అడ్మిన్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ, విభాగాధిపతి డాక్టర్ ఎన్.రాధ, డాక్టర్ కె.విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ శ్రీదేవి గామిని, కో-ఆర్డినేటర్ ఎస్.జగదీష్ పాల్గొన్నారు.

ఎన్నికల వేళా నిరాశే...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎన్నికల వేళ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జిల్లా వాసులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఓటాన్ బడ్జెట్‌లో జిల్లాకు ప్రాధాన్యత ఉంటుందని అందరూ భావించారు. కాని ఎలాంటి నిధులు విదల్చకపోవడంతో జిల్లా ప్రజలు ఊసూరుమన్నారు. ఫలితంగా ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టేశాయి. అధిక శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధార పడి జీవిస్తున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కీలకమైన కాలువల ఆధునికీకరణకు సైతం నిదులు విదల్చలేదు. ఈ పనులను వైసిపి అధికారలోకొచ్చిన తర్వాత పూర్తిగా అటకెక్కించింది. కేవలం తూటుకాడ తొలగింపునకు మాత్రమే పరిమితమైంది. కాటన్ బ్యారేజీ మరమ్మతుల కోసం గతేడాది బడ్జెట్‌లో కేటాయించిన నిధులు సైతం ఖర్చు చేయలేదు. కోనసీమ వాసుల చిరకాల కల అయినా కోటిపల్లి నర్సాపురం రైల్వేలైను మాటను పూర్తిగా మరిచారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటాలో కొంత మేరైనా నిధులు విడుదలవుతాయని చూశారు. కాని అలాంటి కూతలు లేకుండానే రెడ్ సిగ్నల్ వేశారు. గోదావరి నదీ కాలుష్య నివారణ అంటూ కేటాయించిన నిధులు కాగితాలు దాటి ఆచరణ రూపం దాల్చలేదు. కీలకమైన ప్రాజెక్టుల అమలు కోసం కేంద్రంలోని బిజెపి నిధుల రావాల్సి ఉంది. అయితే ఆ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోవడంతో నిధులు విడుదల చేయట్లేదు. తాజాగా విడుదల చేసిన బడ్జెట్‌లోనూ కేంద్రం నుంచి నిధులు వస్తాయని చెప్పటం విమర్శలకు దారితీస్తోంది. అధికార వైసిపితో పాటు ప్రతిపక్ష తేదేపా, జనసేన పార్టీలు పోటీపడి మద్దతు తెలపటమే ఈ దుస్థితికి కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఆశాలపై నిర్బంధం

కనీస వేతనం కోసం ఆశాలు చేపట్టిన చలో విజయవాడను భగ్నం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన అక్రమ అరెస్టులు, నిర్బంధాలు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. ఒకరోజు ముందు నుంచే పోలీసులను ఆశాలపై ప్రయోగించింది. అర్ధరాత్రి అపరాత్రి తేడా లేకుండా పోలీసులు ఆశాలను ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. టిక్కెట్ కొనుక్కొని బస్సుల్లో వెళ్తున్న వారిని సైతం అడ్డగించి కిందకు దింపేశారు. ఈ నిర్బంధాలను వామపక్షాలు, ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాయి. టిడిపి,జనసేన నాయకులు సైతం పలుచోట్ల నిర్బంధాలను వ్యతిరేకించారు. నిర్బంధాలకు నిరసనగా చేపట్టిన ధర్నాలు విజయవంతమయ్యాయి.

మరో పక్క జిల్లాలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కేంద్రంగా రాజకీయ పార్టీలు అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పోటీ పడుతున్నాయి. అధికార వైసిపి ఇప్పటికే అభ్యర్థులను దాదాపుగా ఖరారు చేసింది. టిడిపి, జనసేన కూటమి తెలుగుదేశం-జనసేన కూటమి త్వరలోనే తమ అభ్యర్థుల జాబితాను ప్రకటించేందుకు సమాయత్తం అవుతుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సైతం తన ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా పిసిసి ఛీఫ్ వైఎస్.షర్మిల జిల్లాలో పర్యటించింది. చాగల్లులో రచ్చబండ, తునిలో రోడ్‌షోలతో ఒకరోజు పర్యటనను విజయవంతం చేసుకున్నారు. అధికారవైసిపితో పాటూ టిడిపి, జనసేన కూటమిలపైనా ఆమె పలు విమర్శలు చేశారు. కేంద్రంలో బిజెపితో అంటకాగుతున్న పార్టీలను సాగనంపాలని పిలుపునిచ్చారు. వైసిపి, టిడిపిలకు ఓటేస్తే బిజెపికి ఓటు వేసినట్టేనని జిల్లా ప్రజలను హెచ్చరించారు. ప్రత్యేక హోదా, నిధుల్లో రాష్ట్ర వాటాలను ప్రస్తావించారు. అవన్నీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమంటూ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి సంతకం ప్రత్యేక హోదాపైనే రాహులు చేస్తారని చెప్పారు. జిల్లాలో కనుమరుగైన కాంగ్రెస్ పార్టీకి షర్మిల టూర్ ఉత్సాహాన్ని నింపింది. మరోపక్క కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు పలువురు దరఖాస్తులను సైతం చేసుకుంటున్నారు. మెత్తంగా షర్మిల రాకతో జిల్లాలో హస్త వాసి ఎలా మారుతుందో వేచిచూడాలి.

బాధితులకు చెక్కు అందజేస్తున్న మంత్రి విశ్వరూప్

పేదలకు అండగా సిఎం సహాయ నిధి

ప్రజాశక్తి-అమలాపురం

ప్రాణాంతక వ్యాధులు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న పేదలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయం నందు కామనగరువు ఎంఎస్ఎన్ కాలనీకి చెందిన కంచర్ల భైరవ మూర్తి ఊపిరి తిత్తుల మార్పిడి చేయుటకు రూ.20లక్షలు సిఎం సహాయ నిధి నుంచి మంజూరు చేసిన లెటర్ ఆఫ్ సర్టిఫి కెట్ ను మంత్రి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సహాయ నిధి కింద పేద ప్రజల వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. సమాజంలో అట్టడుగువర్గాలు, తెల్లకార్డు దారులు, దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులన్నారు. ఈ పథకం కింద పేదలు ప్రాణాంతక దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్సలు ఉచితంగా పొందవచ్చునన్నారు. వ్యాధిగ్రస్తులు తమ దరఖాస్తులను మండల తహశీల్దారు ద్వారా జిల్లా కలెక్టర్ వారికి పంపితే. అర్హత ఉన్నట్లయితే సిఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వానికి కలెక్టర్ సిఫారసు చేస్తారన్నారు. ప్రజాప్రతినిధుల ద్వారా అయినా ప్రభుత్వానికి లేదా ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపవచ్చునన్నా రు. వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం అనుమతించిన తరువాత చికిత్సలు పొందాలన్నారు. పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసి ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తోందన్నారు. పేదల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ప్రభు త్వం ముందుకు సాగుతోందని. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో మరింతగా వ్యాధుల సంఖ్యను పెంచి 25 లక్షలు రూపాయలు విలువ గల చికిత్స లను అందిస్తూ పథకాన్ని బలోపేతం చేయడంతో పాటుగా నాడు-నేడులో భాగంగా ప్రభుత్వాస్పత్రులను అభివద్ధి చేస్తోందన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం వర్తించని కేసులకు సంబం ధించి రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎపిఇపిడిసిఎల్‌కు రెండు జాతీయ అవార్డులు

ప్రజాశక్తి - విశాఖపట్నం

వినియోగదారులకు సేవలందించే క్రమంలో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఇపిడిసిఎల్)కు రెండు జాతీయ స్థాయి అవార్డులు లభించాయి. ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా (ఇప్పయ్) ఆధ్వర్యంలో కర్ణాటకలోని బెల్గాంలో శనివారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈ మేరకు ఎపిఇపిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి తరపున సంస్థ ఫైనాన్స్ డైరెక్టర్ డి.చంద్రం ఈ అవార్డులను అందుకున్నారు. ఇంధన రంగంలో విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాలను తగ్గించేందుకు ఉద్దేశించబడిన సరికొత్త కృత్రిమ మేధ (ఎఐ), మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ వంటి అంశాలపై చర్చించేందుకు బెల్గాంలోని శూన్య ఫార్మ్ రిట్రీట్‌లో ఇప్పయ్ ఆధ్వర్యంలో '24వ రెగ్యులెటరీ అండ్ పాలసీమేకర్స్ రిట్రీట్' పేరిట ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు సదస్సు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం జరిగిన ఇప్పయ్ పవర్ అవార్డ్స్-2024 ప్రదానోత్సవ కార్యక్రమంలో ఇంధన రంగంలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. సంస్థ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలందించడంలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు ఎపిఇపిడిసిఎల్ జాతీయ స్థాయిలో అవార్డును కైవసం చేసుకుంది. దీంతో పాటు వినియోగదారుల్లో అవగాహన పెంపుదల అంశంలోనూ అవార్డును సొంతం చేసుకుంది. రెండు జాతీయ అవార్డులు లభించడం పట్ల సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖల సహకారంతో ఇపిడిసిఎల్‌లో పలు రకాల పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సంస్థ ఉద్యోగులు, సిబ్బంది అత్యుత్తమ పనితీరుకు నిదర్శనంగా సంస్థ జాతీయ అవార్డులను సొంతం చేసుకుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో వినియోగదారులకు మరిన్ని నాణ్యమైన సేవలందిస్తామన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి సైతం విద్యుత్ సౌకర్యం కల్పిస్తూ, సంస్థను అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు కృషి చేస్తామని తెలియచేశారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు.

వేర్వేరుగా ఊడుగులమ్మవారిని దర్శించుకున్న బండారు సోదరులు

ప్రజాశక్తి-ఆలమూరు



అమ్మవారి సన్నిధిలో సత్యానందరావు

మండలంలోని మోదుకురు గ్రామ దేవత ఊడుగులమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జి బండారు సత్యానందరావు, జనసేన నియోజకవర్గ ఇంఛార్జి బండారు శ్రీనివాసరావు శనివారం వేర్వేరుగా పార్టీ శ్రేణులతో కలసి దర్శించుకున్నారు. అలాగే అదే ప్రాంగణంలో వేంచేసి వున్న అభయాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దర్శించుకునే అవకాశం కల్పించిన గ్రామ పెద్దలకి, ఆలయ నిర్వాహక కమిటీకీ ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేతలు రాయుడు సుధాకర్, వంటిపల్లి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి-మండపేట

క్రీడలను ప్రారంభిస్తున్న వెంకన్న బాబు

గ్రామీణ యువత క్రీడల్లో రాణిం చాలని వైఎస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్న బాబు అన్నారు. మండలంలోని కేశవరం అంబేద్కర్ యూత్ కి వాలీబాల్ కిట్ లను ఆయన శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలు చదువునకు అదనపు అర్హతతో పాటు శరీర దారుణ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు యడ్ల రవి, కొక్కిరి కామేశ్వరరావు, నేతల సుధాకర్, యడ్ల చిట్టిబాబు, గుత్తుల రాజు, యువత పాల్గొన్నారు.

జనసేన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న గిడ్డి

జనసేన పార్టీ ఆశయాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పి గన్నవరం నియోజక వర్గ జనసేన ఇంచార్జి గిడ్డి సత్యనారాయణ అన్నారు. అప్పనపల్లి లో జనసేన నాయకులు కంకిపాటి నరసింహారావు ఇంటి వద్ద శనివారం మండల శాఖ అధ్యక్షులు జె.శ్రీనివాసా రాజా అధ్యక్షతన కార్యకర్తల పరిచయ వేదికకు ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ టి డి పి, జనసేన సమనయం తో ప్రజావ్యతిరేక విధానాలు ప్రజలలోకి తీసుకు వెళ్లి వారిని చైతన్యం చేద్దామన్నారు. ఇంచార్జిగా మొగలికుదురు, పెదపట్నం, బి దొడ్డవరం, అప్పనపల్లి గ్రామాలలో జనసేన నాయకులు, జనసైనికులను, టి డి పి నాయకులు కార్యకర్తలను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా జనసేన పార్టీ లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతింసారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వర్రావు, వాసంసెట్టి కుమార్, వీర మహిళ పెనుమాల లక్ష్మి, లూటుకుర్రు సర్పెంచ్ అడభాల తాతకాపు, కొమ్ముల కొండలరావు, కె.మాధవరావు,అప్పనపల్లి ఉపసర్పంచ్ మేడేపల్లి చిన సత్యనారాయణ, పాశర్లపూడి ఉపసర్పంచ్ తుండూరి బుజ్జి, మొగలికుదురు ఉప సర్పంచ్ గనశాల దీపిక బాబీ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక పురోగతే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-అయినవిల్లి



ఆసరా చెక్కును అందజేస్తున్న విప్పర్తి వేణుగోపాలరావు

మహిళలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ సంక్షేమ పథకాల ద్వారా వారి ఆర్థిక పురోగతిని పెంపొందించడమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని పి.గన్నవరం నియోజకవర్గ ఇంఛార్జి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. శనివారం సిరిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల వద్ద వైఎస్ఆర్ ఆసరా చెక్కులను డ్వాక్రా మహిళలకు విప్పర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వేణుగోపాలరావు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా సుమారు రూ.కోట్లు ఆసరా పథకం ద్వారా ప్రభుత్వం అందజేసిందన్నారు. ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు కుడుపూడి విద్యాసాగర్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొంతు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

12న మండపేట మండల సమావేశం

ప్రజాశక్తి -మండపేట

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 12న సోమవారం 10 గంటలకు నిర్వహిస్తారని ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

యానాం వార్తలు

మత్స్యకారులకు త్వరలో రూ.94 కోట్ల పరిహారం

ప్రజాశక్తి - యానాం

వివరాలు వెల్లడిస్తున్న ఎంఎల్ఎ అశోక్

యానాం నియోజక వర్గ పరిధిలోని మత్స్యకారులకు అందాల్సిన ఒఎన్‌జిసి నష్టపరిహారం అతి త్వరలో లబ్ధిదారుల అకౌంట్లలోకి జమ అవుతుందని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ.94 కోట్ల7 లక్షల నష్టపరిహారం ఇప్పటికే అందాల్సి ఉందని, తాను ఇటీవలి న్యూఢిల్లీ వెళ్లి ఒఎన్‌జిసి ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిహారం ఇచ్చేవిధంగా వారిని ఒప్పించినట్లు తెలిపారు. మొత్తం 5,462 మందికి గాను రూ.71 కోట్ల 76 లక్షల 9 వేలను పుదుచ్చేరి మెంబర్ సెక్రటరీ వారి ఖాతాలో ఈ సొమ్ము జమ చేస్తారని సోమవారం ఆ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అనంతరం ఆ సొమ్మును ముఖ్యమంత్రి రంగసామి, మత్స్యశాఖామంత్రి లక్ష్మీనారాయణ తదితరులు యానాం వచ్చి ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొంత మొత్తం రూ.23 కోట్లు ప్రభుత్వ ఖాతాలో ఉన్నాయని ఆ విధంగా మొత్తం రూ.94 కోట్ల 7 లక్షల 69 వేలు లబ్ధిదారుల ఖాతాలో జమఅవుతాయన్నారు. పరిహారం పంపిణీలో రాజకీయాలకు తావులేకుండా పూర్తి పరిహారం ప్రతి మత్స్యకారుడుకు ఇవ్వాలని ఆ సొమ్ము వారికే దక్కాలన్నదే తన ప్రధాన అభిమతన్నారు. పరిహారం పంపిణీ అనంతరమే అన్ని విషయాలను మాట్లాడతానని స్పష్టం చేశారు.

ఎంఎల్ఎ అశోక్‌ను కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి - యానాం

ఎంఎల్ఎ అశోక్‌ను సత్కరిస్తున్న ఎస్‌పి

యానాం నూతన ఎస్‌పి రాజశేఖరన్ స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను శనివారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్‌పిని ఎంఎల్ఎ అశోక్ అభినం దించారు. అనంతరం పలు సమస్యలపై చర్చించారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును ఎస్‌పి రాజశేఖరన్ మర్యాదపూర్వకంగా కలిశారు.

బాధితులకు న్యాయం చేయాలని ధర్నా

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

కొత్తమూలపేట ఎస్ఇజెడ్ కాలనీకి చెందిన దారా ప్రకాష్, దారా చందులపై కులం పేరుతో దూషించి కత్తితో దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు నాయకుడు గుబ్బల రాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కొత్తపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గుబ్బల రాజు మాట్లాడుతూ నిందితులు ఆవాల మణికంఠ, ఆవాల లోవరాజులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకాష్, చందు కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ ధర్నాలో దారా వెంకట్రావు, బందిలి సూరిబాబు, దడాల సత్తిబాబు, ఆలపు శేషుబాబు, దడాల పాదాలు, అయితే రమణ, దడాల సుందర్రావు, చిట్టమూరి రాంబాబు, తార నాగభూషణం, వడ్డి నాగలక్ష్మి, గడ్డం లక్ష్మణుడు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

రౌతులపూడి : రాజవరం గ్రామంలో వైసిపికి చెందిన పంచాయతీ ఉప సర్పంచ్ సియాధుల ఎర్ర పాత్రుడుతో పాటు పలువురు వార్డు సభ్యులు టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ సమక్షంలో టిడిపిలో చేరారు. పారుపాక పంచాయతీ ఉపసర్పంచ్ కాళ్ల మంగతో పాటు నలుగురు వార్డు మెంబర్లు వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. టిడిపి అధికారంలోకి రాగానే పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న అందరికీ సముచిత స్థానం కల్పిస్తానని సత్యప్రభ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, రౌతులపూడి ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ ఎంపిపి భాస్కర్ బాబు, నాయకులు తిరుమల వెంకన్నదొర, కృష్ణవర్మ, మౌళి ఉన్నారు.

పలువురికి ఛైర్‌పర్సన్ పరామర్శ

ప్రజాశక్తి- సామర్లకోట

సామర్లకోటలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి శనివారం పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మాజీ కౌన్సిలర్, మున్సిపాలిటీ ప్రజారోగ్య విభాగం డేటా ఎంట్రీ ఆపరేటర్ పొడుగు చిట్టిబాబు కుటుంబాన్ని, అనారోగ్యంతో మృతి చెందిన కౌన్సిలర్ నక్కా లలిత కుటుంబాన్ని, ఇటీవల మృతి చెందిన మిరియాల రాజు కుటుంబాలను ఛైర్‌పర్సన్ పరామర్శించారు.

శ్రీప్రకాష్‌లో ఎన్‌సిసి సర్టిఫికెట్ పరీక్ష

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావుపేట లోని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూలులో శనివారం ఎన్‌సిసి విద్యార్థులకు 'ఎ' సర్టిఫికెట్ అర్హత పరీక్ష నిర్వహించారు. కాకినాడ 18వ బెటాలియన్ కల్నల్ వివేక్ సావన్ గురుధర్, సుబేదార్ మేజర్ హేమంత్ కుమార్, హవల్దార్ రఫీ జైన్, కేమ్ రాజ్ తాపా ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు ప్రత్తిపాడు, హంసవరం, పెద్దాపురం వంటి ఐదు పాఠశాలల నుంచి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాకినాడ గ్రూపు కమాండర్ కల్నల్ సవ్యసాచి దాస్ పరీక్షను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసి శిక్షణ ద్వారా క్రమశిక్షణ అలబడుతుందన్నారు. డిఫెన్స్ వంటి వాటిలో చేరడానికి ఈ సర్టిఫికెట్ ఎంతో దోహదపడుతుందన్నారు.

ఆదిత్యలో సిస్టం బూట్ క్యాంప్

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇసిఇ విభాగంలో 'ఎంబెడెడ్ సిస్టం' అనే కోర్సుకు బూట్‌క్యాంప్ విజయవంతంగా నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఎలక్ట్రానిక్ రంగంలో వినియోగించే ఎంబెడెడ్ సిస్టం బోర్డులు, వాటి డిజైనింగ్, సాఫ్ట్‌వేర్ వినియోగించే పద్ధతి, వాటి అప్లికేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్టెక్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ సంస్థకు చెందిన కాకి ఆదిత్య, ప్రోగ్రామ్ మేనేజర్ చరణ్ మారం, శిక్షణ అధిపతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి బూట్‌క్యాంపుల వల్ల విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పరిచి వారి ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఉద్యోగాల సాధనకు మరింత దోహదపడతాయని చెప్పారు.

వైకల్య జననాలపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైకల్యంతో శిశువులు జన్మించకుండా ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఉమా మనోవికాస కేంద్రం, రిలయన్స్ ధీరూబాయ్ ఎర్లీ ఇంటర్వెన్షన్ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. పి.మల్లవరం పంచాయతీ పత్తిగొంది గ్రామంలో కమ్యూనిటీ హాల్ వద్ద గర్భిణులు, గ్రామస్తులకు పలు విషయాలు వివరించరాఉ.ఉపాధ్యాయురాలు ఉదయకుమారి, కె.నవ్య మాట్లాడారు. మేనరికపు వివాహాలు, బాల్య వివాహాలను నివారించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, గర్భిణులు సకాలంలో వ్యాక్సిన్లు వేయించుకోవాలని తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ కె.శ్రీకాంత్ మాట్లాడుతూ ధీరుభాయ్ అంబానీ ప్రత్యేక పాఠశాలలో అందిస్తున్న ప్రత్యేక విద్య, నడవలేని పిల్లలకు ఫిజియోథెరపీ, మాటలు రాని పిల్లలకు స్పీచ్ థెరపీ ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

వృత్తి విద్యా కోర్సులు భవితకు దోహదం

ప్రజాశక్తి-శంఖవరం

విద్యార్థులు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందితే అవి వారి భవితకు దోహద పడగలవని వృత్తి విద్యా శిక్షకురాలు నాగమణి అన్నారు. శనివారం ఆమె ఎపి సమగ్ర శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న వృత్తి విద్యా కోర్సుల్లో భాగంగా శంఖవరం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ బి.బాలామణి ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థినులు రావికంపాడులోని శివరాం యార్న్ప్ ప్రైవేట్ మిటెడ్ స్పిన్నింగ్ మిల్ ఫ్యాక్టరీని రెండు విడతలుగా సందర్శించారు. టెక్స్టైల్స్, టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు స్పిన్నింగ్ యంత్రాల పనితీరు, పత్తి నుండి దారం తయారు చేయడంలో వివిధ ప్రక్రియలను పరిశీలించారు.

జనసేన ఆధ్వర్యంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక కెవికెటి ఫంక్షన్ హాల్లో శనివారం జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు 55 దేశ, విదేశాలకు చెందిన మల్టీ నేషనల్ కంపెనీలు హాజరై అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తీసుకొని ఇంటర్వ్యూ నిర్వహించి వారికి ఉద్యోగ నియామకాలను చేపట్టారన్నారు. జనసేన పార్టీ ఎన్నారై కన్వీనర్ కె.శశిధర్ యాదవ్ ఇంటర్వ్యూల్లో ఎంపికైన 586 మందికి నియామక పత్రాలు అందజేశారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, పుల్లలపాడు గ్రామానికి చెందిన పెనుమర్తి భాను మేఘన, D/o. పెనుమర్తి ఆనందరావు అను నాకు పాస్‌పోర్టు నెంబరు **V2586480** కలదు. నా యొక్క పాస్‌పోర్టు జిరాక్స్ నిమిత్తం మా ఇంటి దగ్గర నుండి నల్లజర్ల ఆటోలో వెళ్ళుచుండగా పడిపోయినది. దొరికినవారు ఈ అడ్రసుకు, ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

పెనుమర్తి భాను మేఘన
D/o. పెనుమర్తి ఆనందరావు
డో.నెం. 1-76/1, హైస్కూల్ రోడ్డు
పుల్లలపాడు, నల్లజర్ల మండలం
తూర్పుగోదావరి జిల్లా - 534112
సెల్: 9398004501

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టు
S.O.P. No. 1 of 2024

Between:

1. అమ్ముల వెంకట పద్మావతి
2. కోటిపల్లి శివనారాయణ
3. కోటిపల్లి వీర వెంకట సుబ్బారావు
4. కోటిపల్లి కృష్ణ చైతన్య
5. కోటిపల్లి కళ్యాణి -పిటీషనర్లు

AND

Nil -రెస్పాండెంట్

పిటిషనర్లు లేటు కోటిపల్లి సోమేశ్వరి గారి కరూర్ వైశ్య బ్యాంకు, పెద్దాపురంలోని లాకర్ తెరచుకొనుటకు అనుమతి కోసం పై నంబర్ పిటిషన్ దాఖలు చేసినారు. పై నంబరు పిటిషన్ నందు ఎవరికైన ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున **ది. 28-02-2024వ తేదీన వాయిదా అయి వున్నది.** ఆరోజున స్వయంగా గానీ, న్యాయవాదితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి వారి వాదనను తెలుపుకొనవచ్చును. లేని యెడల శ్రీ కోర్టు వారు పిటిషనరులకు అనుకూలంగా తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

ఎం.కె.మొహియిద్దీన్
అడ్వకేట్, పెద్దాపురం